19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 19 ఏప్రిల్ 2025 పేజీలు : 8

## వృత్తి విద్యతోనే యువతకు ఉపాధి అవకాశాలు

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 18:** వృత్తి విద్య కోర్సుతోనే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో ప్రతిమ,జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, హెూమ్ ఎయిడ్ హెల్త్, టైలరింగ్ కోర్సుల్లో ఉచిత ఉపాధి శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతీ, యువకులతో ముచ్చటించారు. నైపుణ్య శిక్షణ పొందుతున్న తరగతి గదులను వసతులు, శిక్షణ పద్ధతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందుతున్న కోర్సుల్లో వృత్తి నైపుణ్యాలు నేర్చుకుంటూ యువత సేవా భావాన్ని అలవర్చుకుంటే ప్రగతి పతంలో దూసుకెళ్లి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడతారని అన్నారు. శిక్షణ కేంద్రంలో-2లో



### రైతుల ముఖాల్లో

## చిరునవ్వే మాకు ముఖ్యం

- గతంలో పాలకులు కటింగ్‌ల పేరిట రైతులను దోచుక తిన్నారు
- సన్న వడ్లకు బోనస్ అందించడంలో పెద్దపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే టాప్
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

చురకలు ప్రతినిధి కమాన్ పూర్

**(సుల్తానాబాద్) ఏప్రిల్ 18 :** సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లె, గొల్లపల్లి, సాంబయ్య పల్లి, ఐతరాజు పల్లి, భూపతిపూర్, గర్రెపల్లి, బొంతకుంటపల్లి, నరసయ్య పల్లి, నీరుకుల్ల, గట్టేపల్లి, కదంబాపూర్, తొగర్రాయి గ్రామాల్లో శుక్రవారం సింగిల్ విండో, ఐకెపి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు -2లో

### వెల్గటూర్ పిఎసిఎస్ నూతన భవనం ప్రారంభించిన

## ప్రభుత్వ విప్ అడ్లూరి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 18 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవనం గోదాంను శుక్రవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ ప్రజా ప్రతి నిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం విప్ అడ్లూరి మాట్లాడుతూ తన చేతుల మీదుగా సంఘ భవనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంఘ పరిధి లోని రైతులు తమ సహకార బ్యాంకులోనే ఆర్థిక లావాదేవీలు జరుపుకొని సహకారబ్యాంకు అభివృద్ధికి దోహద పడాలని సూచించారు. ప్రస్తుత వరి ధాన్యంకొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తప్ప,తాలు పేరిట ఎలాంటి కటింగ్ లేకుండా దాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని -2లో



# అకాల వర్షం.... అపార నష్టం





- -పలు చోట్ల రాళ్ళవాన, ఇదురు గాలులు
- -నేల వాలిన వరి, నువ్వు పంటలు
- -గాలి బీభత్సంకు రాలిన మామిడి కాయలు
- -నీట మునిగిన పసుపు ,జలమైయిన డైనేజిలు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (18) :** అన్నదాతలు అరుగాలం శ్రమించి పండిచిన పంటలు అకాల వర్షం తో నిట మునిగి అపార నష్టం జరిగింది. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్,తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్, ఇబ్రహింపట్నం గ్రామలలో శుక్రవారం సాయంత్రం గాలివాన , విచిన వడగల కుఏ పంటలు గాలికి ఓరిగి నిట మునిగాయి. నువ్వు, వరి పంటలు ,పసుపు కూప్పలు నిటిలో మునగగా,పలు చోట్ల రాళ్ళ వాన కురిసింది. మామిడి కాయలు నెల రాలయి,ఎర్దండి ఓడ్డెర కాలనిలో పలు ఇండ్లు ద్వసం అయ్యాయి. అమ్మకపెట్, వేములకుర్తి గ్రామలలో పలు విధ్యుత్ వైర్లు చెట్లు కోమ్మల విరిగటం తో భోద్లు,టెలలు నేలకోరిగి మండలం లో బారి నష్టం జరిగింది.





## సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 18 :** ఇటీవలే మెట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధిగా ఎన్నికైన ఆకుల మానస ని శాలువాతో సత్కరించిన ప్రసన్న హరికృష్ణ..ఈ కార్యక్రమంలో ఐక్యుమెంట్స్ యాసిన్, లింగంపల్లి సంజీవ్, ఆకుల ప్రవీణ్ ,కుశల్ ,గంగాధర్, ప్రవీణ్ ,రాజు, గాదె నర్సింగరావు, చౌడల కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి




**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, ఏప్రిల్ 18 :** రాజ్యాంగానికి విరుద్ధంగా ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మెట్ పల్లి పట్టణంలోని అన్ని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లింలు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. అనంతరం నాయకులు కేంద్ర ప్రభుత్వం మైనార్టీల హక్కులు హరించే విధంగా రాజ్యాంగానికి విరుద్ధంగా ఇటీవలే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ స్పందించి వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ నాయకులు, మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## బల్వంతాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం



**చురకలు విలేకరి, మల్యాల, ఏప్రిల్ 18 :** మల్యాల మండలం బల్వంతాపూర్ గ్రామంలోని మున్నూరు కాపు సంఘంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పూజిత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తుల తో పాటు గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.ఈ శిబిరంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు పెంట సుధాకర్, ఉపాధ్యక్షులు అన్నాడు మల్లేశం,రాజేందర్,హరీష్, మల్లేశం,ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు నింపాలని విప్‌కు వినతి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 18 :** ధర్మపురి పట్టణంలో నడి మధ్యలో ఉన్న చింతామణి చెరువును నీటితో నింపాలని కోరుతూ స్థానిక కాసెట్టి వాడ యువకులు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎండ తీవ్రతకు చింతామణి చెరువు పూర్తి అడుగంటి పోయి పరిసరాల్లోని బావులు, బోర్ లలో నీరు అడుగంటి పోతున్నందున చెరువును నీటితో నింపితే కాసెట్టి వాడ మరియు ఇతరుల పరిసరాల్లో నీరు వుంటుందని వెంటనే నింపాలని వినతిపత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో కాసెట్టి వాడ యువత బండి మహేష్,కాసెట్టి శ్రీనివాస్, బొంగురాల వాసు,శీలం రాజేశ్,చుక్క భీంరాజ్,సోంశెట్టి చిన్ని పాల్గొన్నారు.

# రైతుల ముఖాల్లో చిరునవ్వే మాకు ముఖ్యం

**మొదటి పేజీ తరువాయి....** చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసు అన్నారు. తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని చెప్పారు. అధికారంలో లేనప్పుడు వడ్ల కటింగ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, ఎమ్మెల్యేగా గెలిచినాక మాటకు కట్టుబడి ఎక్కడ కటింగ్లు లేకుండా వడ్ల కొనుగోలు జరుపుతున్నామని చెప్పారు. సెంటర్లోకి ధాన్యం తీసుకువచ్చి తక్ పట్టీలను పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని, 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే గారు చెప్పారు. ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని చెప్పారు. గత సీజన్లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రైతులకు 1234 కోట్ల రూపాయలు అందించగా, అందులో ఒక్క పెద్దపల్లి నియోజకవర్గంలోనే అత్యధికంగా 59 కోట్ల 15 లక్షల రూపాయల బోనస్ ను రైతులు పొందారని చెప్పారు. అకాల వర్షాల వల్ల దురదృష్టవశాత్తు పంటలకు నష్టం జరిగితే రైతులు అధైర్య పడవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. దెబ్బతిన్న వడ్లను కూడా కొనుగోలు చేసే విధంగా కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని చెప్పారు.సుల్తానాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్లకు గాను రూ.1.52 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ సందీప్ రావు,కోన విన మల్ల రెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్,మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, డిపిఎం నాగేశ్వర్ రావు, ఏపిఎం లు, అధికారులు కాంగ్రెస్ నాయకులు పన్నాల రాములు, కళ్ళేపల్లి జానీ, తిరుమల్ రావు, గుజ్జెట్టి వెంకన్న, బండారి రమేష్, బక్కయ్య, రాజి రెడ్డి, తిరుపతి రెడ్డి, పులి వెంకటేషం, బొజ్జ అజయ్, చంద్రయ్య,మురళి,విజేందర్, ఆర్నకొండ సాగర్, గడ్డం అనిల్, పోచంపల్లి రాజు, రమేష్, సతీష్, సంపత్ రావు, రాజు, సందీప్, చక్రధర్, సతీష్, రాజన్న, శ్రీనివాస్ రావు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 18 :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో అలాట్మెంట్ పత్రాలను పొందిన వారు త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.వీర్నపల్లి మండలంలో కలెక్టర్ శుక్రవారం పర్యటించారు.ముందుగా వీర్నపల్లిలో రూ. 40 లక్షల నిధులతో స్వశక్తి భవన నిర్మాణానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన అనంతరం కలెక్టర్ లాల్ సింగ్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గ్రౌండింగ్ పూర్తయి పనులు మొదలుపెట్టిన వారి నిర్మాణాలను పరిశీలించారు. అలాట్మెంట్ ఆర్డర్ పొందిన వారందరూ త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం 4 విడుతల్లో అందించే రూ



ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నిర్మాణాలను చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు మొత్తం 107 ఇండ్లకు అలాట్మెంట్ ఇవ్వగా, ఇప్పటిదాకా 20 గ్రౌండింగ్ పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.

**భోజనాలు ఎలా ఉన్నాయి?**

ఈ సందర్భంగా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంటగదిలో సరుకులు, కూరగాయల నాణ్యతను పరిశీలించారు అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా? నాణ్యత ఎలా ఉంది తదితరు అంశాలపై ఆరా తీశారు.

**పీహెచ్సీలో తనిఖీ**

మండల కేంద్రంలోని పీహెచ్సీలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, సిబ్బంది రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం వ్యాక్సిన్ ల గడువు తేదిని తనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని, సర్కార్ దవాఖానాల్లోనే ప్రసవాలు చేసుకునేలా గర్భిణులకు అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు.కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, డిఆర్డిఓ శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి రాందాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ప్రజా ప్రతినిధులు కే కే మహేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాముల నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేష్ యాదవ్, తహసిల్దార్ మక్తర్ పాషా, ఎంపీడీఓ అబ్దుల్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

### వెల్గటూర్ పిఏసిఎస్ నూతన భవనం ప్రారంభించిన

# ప్రభుత్వ విప్ అడ్లూరి

**మొదటి పేజీ తరువాయి....** తెలిపారు.గత ప్రభుత్వహయాంలో పాలకులు రైతుల గురించి కనీసం పట్టించు కోలేదని,దాన్యం లో కోతలు విధించి ఇబ్బందులు పెట్టారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దాన్యం కొనుగోళ్లు పూర్తిగా జిల్లా కలెక్టర్ ల పర్యవేక్షణ లోఎలాంటి అక్రమాలకు, అవినీతికి తావులేకుండా జరుపుతున్నట్లు అడ్లూరి స్పష్టంచేశారు. ఋణ మాఫీ విషయంలో అర్హత ఉండి ఇప్పటికి ఎవరికైనా రెండు లక్షల రుణ మాఫీ కానివారుంటే వారు అధైర్య పడాల్సి న అవసరం లేదని,ప్రభుత్వ నిబంధ నలకు అనుగుణంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేస్తామని, అదే విధంగా అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని తెలిపారు.వెల్గటూర్ ఉమ్మడి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టు క్రింద తీసుకొంటున్న గ్రామాల్లో పేదల ఇండ్లను త్వరితగతిన నిర్మించి ఇచ్చే బాధ్యత తీసుకోవాలని మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావును విప్ అడ్లూరి కోరారు.ఈ కార్యక్రమం లో వెల్గటూర్ మాజీ మండలపరిషత్ అధ్యక్షులు పొనుగోటి శ్రీనివాస రావు, పిఏసిఎస్ చైర్మన్ గోలి రత్నాకర్, ఎఎంసి ఛైర్పర్సన్ గుండాటి గోపిక రెడ్డి,ఎండపల్లి పిఏసిఎస్ చైర్మన్ గూడరాంరెడ్డి,మాజీ కేడీసీసీ డైరెక్టర్ పొనుగోటి రామ్మోహన్ రావు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలం దర్ రెడ్డి ,వన్నెల నరసింహారెడ్డి, మద్దుల గోపాల్ రెడ్డి,గోళ్ళ తిరుపతి, మాజీ ప్రజాప్రతి నిధులు,మండల అధికారులు, పిఏసిఎస్ డైరెక్టర్లు, సిబ్బంది, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

### వృత్తి విద్యతోనే

# యువతకు ఉపాధి



**మొదటి పేజీ తరువాయి.....** నీటి సమస్యను గురించి సిబ్బంది తెలపగా వెంటనే బోరు వెల్ ను మంజూరు చేశారు. ప్రధాన ద్వారం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, జిల్లా స్కిల్ కమిటీ సభ్యులు,ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి,మాజీ సర్పంచ్ డాక్టర్ రాజారెడ్డి,జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి,వనిత,కృష్ణవేణి,నాయకులు కోల శ్రీనివాస్,మహేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం విక్రయించుకోవాలి

**-తిమ్మాపూర్ సహకార సంఘం చైర్మన్ బస శ్రావణ్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (18) :** కోనుగోలు కేంద్రలలో రైతులు దాన్యం విక్రయించుకోవలని జగిత్యాల జిల్లా ఇబ్రహిపట్నం మండలం తిమ్మాపూర్ సహకారసంఘం చైర్మన్ బస శ్రావణ్ అన్నారు. శుక్రవారం మండలోని తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ,గోదుర్ గ్రామలలో సహకారసంఘం అధ్వర్యంలో ఎర్పాటు చేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రంను ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్



భోరిగాం రాజు ,స్దానిక నాయకుల తొ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి అమ్ముకోవాలన్నారు. దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని,ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరలు పోందలని ఆయన సుచించారు. ఈకార్యక్రమంలో సహకారసంఘం వైస్ చైర్మన్ ఎనుగు భుమరెడ్డి,ఎఎంసి వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి,విండో డైరెక్టర్ లు చెప్పాల మెహన్, బుక్య లింబద్రి, కాటీపెళ్ళి రాజరెడ్డి, ఎఎంసి డైరెక్టర్ లు రాజేశుని భుమరెడ్డి,తిప్పిరి అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్, నాయకులు గోఫిడీ లక్పతి రెడ్డి, రాజేశు ని ప్రణిత్,బుక్య విజయ్,అకుల గోపాల్, బస లింగన్న ,దుదిగాం గంగాధర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లికి తరలి రావాలి

**-ఆహ్వానపత్రికలు అందచేసి సభకు ఆహ్వానిస్తున్న నాయకులు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (18) :** బీఆర్ఎస్ రజతోత్సవ సభకు క్యాడర్ ను ఆహ్వానిస్తు భిఆర్ ఎస్ నాయకులు గ్రామలలో ఆహ్వాన పత్రికలు అందచేసి సభకు తరలి రావలని కోరుతున్నారు.శుభాకాంక్షలు జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మాపుర్,



తిమ్మాపుర్ తండ,యామపుర్,వేములకుర్తి, బర్దిపుర్,ములరాంపుర్,ఎర్దండి, కోమటి కోండాపూర్, వర్షకోండ, డబ్బ,కోజన్ కోత్తుర్, కేశాపుర్, అమ్మకపెట్, ఎర్రాపుర్, ఇబ్రహింపట్నం గ్రామలలో భిఆర్ ఎస్ మండల నాయకులు గ్రామ కమిటీ లను,పలు సినియర్ కార్యకర్తలను,సంఘుల పెద్దమనిషులను కలిసి, భిఆర్ ఎస్ క్యాలెండర్, ఆహ్వాన పత్రిక లను అందచేస్తు ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ సభకు నాయకులు, కార్యకర్తలు ఇంటికొక్కరు తరలి రావాలని కోరారు. ఈకార్యక్రమంలో భిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ్ రెడ్డి, పార్టీ ప్రధానకార్యదర్శి నేమురి సత్యనారాయణ,జాజల జగన్ రావు, గుంటి దేవయ్య,సున్నం సత్యం, నర్సగౌడ్,పోతరాజు శివరాజం,అసతి పెద్ద రాజం,మాలేపు లక్ష్మణ్, కుంచాల రాజం,గుమ్మల చిన్న భుమన్న తదితరులు పాల్గొన్నారు.

# విడిసి చొరవతో... రాలిన "దడువత్" డబ్బులు

**-ఆరేండ్ల సమస్యకు లభించిన "పరిష్కారం"**
**-పోలీస్ స్టేషన్ కు వెళ్ళినా జరగని "న్యాయం"...?**
**-ఇకనైనా అధికారులు స్పందించాలని చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి**

**చురకలు విలేఖరి,బుగ్గారం, ఏప్రిల్, 18 :** గ్రామ అభివృద్ధి కమిటీ బుగ్గారం చొరవతో ఓ రాజకీయ నాయకుని వద్ద గత ఆరేండ్ల కాలం నుండి నిలిచి పోయిన పంచాయతీ "దడువత్" డబ్బులు వసూలు అయ్యాయి.గత ఆరేండ్లసమస్యకు "పరిష్కారం" లభించింది.గతంలో ఈ యొక్క పంచాయతీ పోలీస్ స్టేషన్ వరకు వెళ్ళినా "న్యాయం" జరుగలేదని బాధితుని ఆరోపణ.జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామానికి చెందిన పచ్చిమట్ల సత్తన్న గౌడ్ అనే వ్యక్తికి తన కుటుంబ సభ్యులతో పంచాయతీ ఏర్పడ్డది. కాగా గత ఆరు సంవత్సరాల క్రితం కుల సంఘం మండల అధ్యక్షుడు అయిన అప్పటి అధికార పార్టీకి చెందిన ఓ రాజకీయ నాయకుడు (తాజా మాజీ ప్రజా



ప్రతినిధి భర్త) చట్టానికి విరుద్ధంగా, అక్రమ పద్ధతిలో ఈ పంచాయతీని చేతబట్టాడు. ఇరువర్గాల వద్ద రూ.5000 (ఐదు వేల) చొప్పున దడువత్ తీసుకున్నాడు.గత ఆరేండ్ల నుండి పంచాయతీ తెంపేది లేదు. బాధితుడికి న్యాయం చేసేది లేదు. తీసుకున్న దడువత్ డబ్బులు తిరిగి ఇచ్చేది లేదు. గతంలోనే ఈ పంచాయతీ కాస్త స్థానిక పోలీస్ స్టేషన్ వరకు కూడా వెళ్లింది. అయినా నేటికీ పరిష్కారంకు నోచుకోలేదు. పంచాయతీ తెగక పోవడంతో విసిగి వేసారిన బాధితుడు తన దడువత్ డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలని గత ఆరేండ్ల నుండి సదరు నాయకుని వద్దకు తిరుగుతున్నాడు.ఎంత తిరిగినా.... ఎంత బ్రతిమి లాడినా.... కుల సంఘం జిల్లా పెద్దల వరకు వెళ్ళినా.... సదరు నాయకుడు ససేమిరా అంటూ... కుంటి సాకులతో... ఆ దడువత్ డబ్బులు నేటికీ తిరిగి ఇవ్వడం లేదు. చివరకు మరో రాజకీయ నాయకుడు ఇచ్చిన సలహా మేరకు సదరు బాధితుడు బుగ్గారంలోని "గ్రామ అభివృద్ధి కమిటీ" ని సంప్రదించాడు. బాధితుడు చెప్పిన వివరాలన్ని గ్రహించి సాక్ష్యా దారాలను తెలుసుకొని, పలువురు పంచాయతీ పెద్దలతో మాట్లాడి విడిసి బృందం వాటిని పరిశీలించారు.వెంటనే సంబం ధిత కుల సంఘం జిల్లా అధ్యక్షులతో సమస్యను, జరిగిన అన్యాయాన్ని, మోసాన్ని వివరించారు. వెంటనే మీ కుల సంఘం ద్వారానే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిచో బాధితునికి అండగా ఉండి న్యాయ పోరాటం చేయాల్సి ఉంటదని విడిసి బృందం ఆ జిల్లా అధ్యక్షునితో తేల్చి చెప్పింది. విడిసి బృందం అందజేసిన న్యాయమైన సూచనలతో సదరు కుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంటనే స్పందించారు.కేవలం గంట వ్యవధి లోనే బాధితునికి సదరు రాజకీ య నాయకుడు సుమారు ఆరేండ్ల క్రితం తీసుకున్న దడువత్ రూ.5,000 బాధితుని వద్దకు వచ్చి తిరిగి చెల్లించాడు. విడిసి కృషి వల్ల పేదవాడినైన నాయొక్క దడువత్ డబ్బులు తిరిగి వచ్చాయని బాధితుడు పచ్చిమట్ల సత్తన్న గౌడ్ హర్షం వ్యక్తం చేసారు.కాగా ఇలాగే అనేక చోట్ల అక్రమంగా రాజకీయ నాయకులు, పంచాయతీల పెద్ద మనుషులు దడువత్ లు తీసుకుంటూ వేలాదిగానే కాకుండా లక్షల్లో కూడా దోచుకుంటున్నారని విడిసి కోర్ కమిటీ చైర్మన్ అయిన ఎండిసి కన్వీనర్ చుక్క గంగారెడ్డి ఆరోపించారు.అక్రమ దడువత్ లే కాకుండా దావత్ ల పేరుతో లక్షలాది రూపాయలు బాధిత పేద ప్రజల నుండి పంచాయతీ పెద్దలు దోచుకుంటున్నారని ఆయన వివరించారు.సామాన్య, మధ్య తరగతి ప్రజలు చిన్న - చిన్న తగాదాలతో లక్షల్లో నష్ట పోతున్నారని తెలిపారు. పంచాయతీ పెద్ద మనుషులు స్వార్థపూరితంగా, రాజకీయంగా, కుట్ర పూరితంగా పంచాయతీ తీర్మానాలు చేస్తున్నారని తెలిపారు. చిన్న - చిన్న తగాదాలను కూడా పెద్దగా సృష్టించడం, ఏండ్ల తరబడి పంచాయతీలు పరిష్కారానికి నోచుకోకుండా చేయడంతో పేద ప్రజలు తీవ్రంగా మోస పోతున్నారని అన్నారు. సంబంధిత అధికారుల పేరుతో కూడా పంచాయతీ పెద్దలు, రాజకీయ నేతలు నేటికీ కూడా భారీ దోపిడీలకు పాల్పడుతున్నారని చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు.

## ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

**-పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు విలేకరి, బీర్పూర్ ఏప్రిల్ 18 :** బీర్ పూర్ మండలం లోని రేకులపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా. పూజలలో పాల్గొని ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి.వారి వెంట. మాజీ ఎంపీపీ మాసర్తి రమేష్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుభాష్ యాదవ్. కొల్వాయి సింగిల్ విండో చేర్మెన్ నవీన్ రావు. సారంగపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్ర రెడ్డి. మాజీ సర్పంచ్ భూమ రావు. మాజీ సర్పంచ్ జితేందర్ యాదవ్. A M C డైరెక్టర్ జోగిరెడ్డి. మాజీ సర్పంచ్ ముక్క శంకర్. మండల యూత్ కాంగ్రెస్ నాయకులు అఖిల్ అభిలాష్ మాజీ ఎంపీటీసీ తిరుపతి. చిట్ల శేఖర్ లక్ష్మణ్. శ్రీను. లక్ష్మణ్. తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడి

**-పోలీసుల అదుపులో 5 గురు, రూపాయలు 21,120 నగదు స్వాధీనం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బండలింగాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సిసిఎస్ పోలీసు లు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 5గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూపాయలు 21,120 , 5 మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.ఇక్కడ కానిస్టేబుల్స్ వినోద్, రమేష్, అఫ్రోజ్, కమలాకర్ లు ఉన్నారు.

## క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 18 :** రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు శుక్రవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 167 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 31 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 11 మంది ఉద్యోగులు హాజరై,10మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ ఎస్వోటుజియం బి.వి.సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, సివిల్ విభాగం అధికారి ఫణీంద్ర, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్ రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పైలట్ ప్రాజెక్టు కింద ఇబ్రహీంపట్నం మండలాన్ని తీసుకోవాలి

**-భూమి సమస్యల పరిష్కారం కోసం భూ భారతి**

**-డిసిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కార్యదర్శి పెంట లింబద్రి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఏప్రిల్ (18) :** పైలట్ ప్రాజెక్టు కింద ఇబ్రహీంపట్నం మండలన్ని తీసుకోవాలని,భుమి సమస్యల పరిషారం కోసం భూ భారతి తో గత కోన్ని సవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న భుమి సమస్యల పరిషారంకోసం కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి తో సమస్యలు పరిష్కారం అవుతాయని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిసి కాంగ్రెస్ పార్టీ మాజీ కార్యదర్శి పెంట లింబద్రి అన్నారు. భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు రైతుల పక్షాన లింబాద్రి సూచన చేశారు. జగిత్యాల జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద గుర్తించి మండలంలోని రైతుల,భుముల సమస్యలను పరిష్కారం కు ఎంపిక చేసి మండల రైతులకు భూ సమస్యలు ఉంటే పరిష్కరించాలని కోరారు. అనంతరం కలెక్టర్ ను శాలువాతో సన్మానించి భూ భారతీ ఏర్పాటు పట్ల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి , నాయకులు రావుల గణేష్, తిప్పిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పైడిపల్లిలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 18 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామంలో శుక్రవారం పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేసినట్టు పశువైద్యాధికారిని పి, శ్రీప్రియ తెలిపారు. 198 ఆవులు, ఎద్దులు, 182 గేదెలకు టీకాలు వేసినట్లు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగుల నగేష్ రైతులు,చాటకోల్లరాయమల్లు, సంగ సత్తయ్య. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా మహాలక్ష్మీ జన్మదిన వేడుకలు



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి క్షేత్రంలో వెలసిన ఆదిశక్తి, జగన్మాత, త్రిగుణాత్మక స్వరూపిణియైన శ్రీమహా లక్ష్మీ దేవి జన్మదిన వేడుకలు శుక్ర వారం వైభవోపేతంగా, కన్నుల పండువగా జరిగాయి. భారత దేశంలోనే సుందర వదనారవింద శోభితయైన జగన్మాత, గోదావరి తీరాన భక్తుల పాలిట కల్పవృక్షమై, కోరిన కోర్కెలను తీర్చడం జరుగు తున్నది. చైత్ర బహుళ పంచమి రోజున ప్రాచీన కాలంనుండి ఎడ్లబండ్ల తీర్థములు, రథోత్సవం నిర్వహించ బడుతూ, అశేష జన కుల, ఇల దైవమై విరాజిల్లు తున్నది. ఇటీవలే నూతన విగ్రహ ప్రతిష్ఠ గావించారు.

ఈక్రమంలోనే చైత్ర బహుళ పంచమి తిథి యుక్త శుక్ర వారం మహాలక్ష్మి దేవి జన్మదినాన్ని పురస్కరించుకుని, దేవస్థానం వంశపారంపర్య నిర్వాహకులు కొరిడె గుండయ్య శర్మ, నరహరి శర్మ, బాల కృష్ణ శర్మ, బొజ్జా కిషన్ శర్మ ల ఆధ్వర్యంలో, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మ పురి శ్రీలక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం పక్షాన దేవస్థానం నుండి ఊరే గింపుగా వెళ్ళి, అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.

సువాసినులచే సామూహిక లక్ష్మీపూజ, కుంకుమా ర్చన, లలితా పారాయణం, ప్రత్యేక రథోత్సవ ములను, సువాసినులకు ఐదవ తనాన్ని ఒసంగుచూ, ఆర్థిక ఇబ్బందులను, మానసిక వ్యాధులను తొలగించి, అభీష్ట వరములను, ఆశ్రితుల వృత్తి, వ్యాపార, ఉద్యోగాది అభివృద్ధికై అమ్మ వారి సన్నిధిన నిర్వహించిన ప్రత్యేక జన్మదిన పూజాదులలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం పూజలు, బలి, పూర్ణాహుతి, అన్నదానాది ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.

ఆయురారోగ్య ఐశ్వర్యదేవస్థానం నుండి గంగపుత్ర సంఘం పోస్టాఫీసు, మున్సిపల్ కార్యాలయం, నంది విగ్రహం, ఇసుక స్తంభం, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం, రామాలయం, దత్తాత్రేయ ఆలయం, షిర్డీ సాయి ఆలయం, గోదావరి తీరం ద్వారా రథోత్సవం భక్త జనం తోడు రాగా నిర్వహించారు.

**పట్టు వస్త్రాల సమర్పణ**

ధర్మపురి క్షేత్రంలోని గోదావరీ తీరంలో ఉన్న మహాలక్ష్మి దేవి మందిర వార్షికోత్సవ, జన్మదిన సందర్భంగా శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పక్షాన పట్టు వస్త్రాలు సమర్పించారు. ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలు ప్రతి సంవత్సరము వలె ఈ సంవత్సరము కూడ ధర్మపురి దేవస్థానం పక్షాన దేవస్థానం అర్చకులకు అందజేయటం జరిగింది.

కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ జక్కు రవీందర్ , ధర్మకర్తలు ఏదులాపురం మహేందర్ బాదినేని వెంకటేష్, బొల్లారపు పోచయ్య, గుడ్ల రవీందర్, కొమురవెల్లి పవన్ కుమార్ మందుల మల్లేష్, నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, స్తంభంకాడి గణేష్, సంబెట తిరుపతి, ఒజ్జల సౌజన్య నరేందర్, అవ్వ సుధాకర్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రమణయ్య, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, సురేశ్, వెంకటేశ్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నరసింహుని దర్శించుకున్న రాష్ట్ర ఫైనాన్స్ కంట్రోలర్



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 18 :** ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ని రాష్ట్ర ఫైనాన్స్ కంట్రోలర్ వెంకన్న దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంతో పాటు అన్ని అనుబంధ ఆలయాల్లో పూజలు చేశారు. దేవస్థానం పక్షాన సాదరంగా స్వాగతం పలికారు. దేవస్థానం అర్చకులు ఆశీర్వ చనం ఇచ్చిన తదుపరి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్ శేష వ ప్రసాదం ఇచ్చి సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానంముఖ్య అర్చకులు చిలక ముక్కు రమణయ్య అర్చకులు చక్రపాణి కిరణ్ కుమార్, ధర్మపురి మండలవిద్యాధికారి సీతాలక్ష్మి,హైస్కూల్ హెడ్మాస్టర్ మహేందర్ పాల్గొన్నారు.

# వక్ఫ్ కొత్త చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి



**చురకలు ప్రతినిధి,కోరుట్ల ఏప్రిల్ 18 :** వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం కోరుట్ల పట్టణంలోని అన్ని వార్డు మస్జిద్లలో ప్రత్యేకమైన నమాజ్, దువా అనంతరం ముస్లింలు భారీ ఎత్తున శాంతియుతంగా తమ తమ మస్జిద్ ఆవరణలో శాంతియుతంగా మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. మోదీ ప్రభుత్వం తెచ్చిన ఈ చట్టం రాజ్యాంగ వ్యతిరేకమంటు ,కేంద్ర బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొా వచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని జేఏసీ నాయకులు మౌలానా మజార్ ఖాస్మీ, అహ్మద్ అబ్దుల్ ఖయ్యూం, లు డిమాండ్ చేశారు. జమాతే ఇస్లాం యే హింద్ జిల్లా నాయకులు నిముద్దీన్, ఇలియాస్ ఖాన్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముస్లిం పర్సనల్ లా నాయకులు మౌలానా మజార్ ఖాస్మీ, అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్.ఎస్.ఎస్ డైరెక్షన్లో ఈ చట్టాన్ని బీజేపీ తీసుకొని వచ్చిందని ముస్లింల మదరసాలను, ఖభరాస్థాన్లను, మసీదులను , దర్గాల భూములను, వక్ఫ్ ఆస్తులను తమ వాళ్ళ కు కట్టబెట్టాలని ఈ చట్టాన్ని తెచ్చారని వారు విమర్శించారు. ఈ చట్టాన్ని బిజెపి పనులను రాజ్యాంగ ప్రియులు, మేధావులు, అనేకమంది రాజకీయ నాయకులు విమర్శిస్తున్నప్పటికీ, వ్యతిరేకిస్తున్నప్పటికీ తమ మంద బలాన్ని ఉపయోగించుకొని చట్టాన్ని పాస్ చేయించిందని వారు దుయ్యబట్టారు. తక్షణమే చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని లేకపోతే ప్రజలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పర్సనల్ లా జేఏసీ నాయకులు, జామ్యాతుల్ పూలే మాయే హింద్ సభ్యులు, జమాతే ఇస్లామీ హింద సభ్యులు, ఆహేలే హదీస్ సభ్యులు, తబ్లీక్ జమాత్ సభ్యులు, కోరుట్ల పట్టణంలోని వివిధ మస్జీదులకు చెందిన మస్జిద్ కమిటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు వివిధ వార్డులకు సంబంధించిన యూత్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

# "నల్లపోచమ్మ"తల్లికి ఆలయం నిర్మించాలి

**-అమ్మవారి భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 18 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాశిగామ గ్రామ శివారులో వెలసి చుట్టూ పలు గ్రామాల ప్రజల పూజలందు కొంటూ ఇలవేల్పుగా నిలిచి కోర్కెలు తీర్చే చల్లని తల్లి నల్లపోచమ్మ అమ్మవారి తల్లికి కనీస సదుపాయాలతో ఒక ఆలయం నిర్మించకపోవడం విచారకరం. పూర్వం నుండి పాశిగామ శివారు గుట్టబోరు వద్ద నల్లపోచమ్మ అమ్మవారు విగ్రహాలు ఆరుబయటనే ఉంటు పూజలందుకొంటుండగా ఇటీవల భక్తులు చిన్న రేకుల పందిరివేశారు. ప్రతియేటా ఆశాడ, శ్రావణ మాసాల్లో పాశిగామ తోపాటు, చుట్టు మెట్టు గ్రామాలైన,స్థంభం పల్లి,వెల్గటూర్, కోటిలింగాల, మొక్కట్రావుపేట, రాజక్కపల్లి, కుమ్మరి పల్లి, కొత్తపల్లి తదితర గ్రామాల ప్రజలు నల్లపోచమ్మ అమ్మవారు వద్దకు ఎద్దుల బండ్లలో తరలి వెళ్లి మొక్కులు తీర్చు కొని అక్కడే వంటావార్పు చేసుకొనే ఆనవాయితీ ఉండేది. నల్లపోచమ్మ అంటే ఎనలేని భక్తి చాటేవారు. అమ్మవారికి ఆలయ నిర్మాణం చేయక పోగా, చుట్టూ ఉన్న స్థలాలు వ్యవసాయ సాగు లోకి రావడంతో వంటావార్పుకు ఇబ్బంది కలిగే పరిస్థితిలో ప్రతి యేట తరలివెల్లే భక్తులు కేవలం మొక్కులు తీర్చుకోవడా నికి వెల్లి వచ్చి ఇంటివద్దనే వంటావార్పు చేసుకొంటున్నపరిస్థితి. అత్యంత పురాతన కాలంనుండి భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లు తున్న నల్లపోచమ్మ అమ్మవారికి ప్రభుత్వ భూమి కూడా ఉన్నట్లు తెలిసింది. కాని అట్టి భూమిని కొంతమంది ఆక్రమించు కొనే పరిస్థితి ఉండడంతో అన్యాక్రాంతానికి గురయ్యే ప్రమాదం ఉంది.అతిపురాతనకాలం నుండి నాలుగైదు గ్రామాల ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో కొలిచే నల్లపోచమ్మ అమ్మవారుకు ఆలయం నిర్మించి ప్రతియేట జాతర ఉత్సవాలు జరుపుకునేలా ప్రజాప్రతినిధు లు, భక్తులు తగు చర్యలు తీసుకోవాలని, అమ్మవారు భూమి అన్యాక్రాంతం కాకుండా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాల ని ప్రజలు కోరుతున్నారు.

# ప్రేమ సహనం శాంతికి నిర్వచనం క్రీస్తు

**-మానవాళి పాప పరిహార్థం క్రీస్తు సిలువ మరణం**
**-పాస్టర్ దూడ మహేష్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 18 :** ప్రేమ సహనం శాంతికి నిర్వచనం క్రీస్తు ప్రభువు అని, ఆయన చూపించిన మార్గంలో అందరు నడుస్తూ ప్రపంచం శాంతిమయం కావాలని, క్రీస్తు బోధ నలు ప్రపంచశాంతికి దిక్సూచి అని, యేసు అనుగ్రహం అందరిపై ఉండాలని పాస్టర్ దూడ మహేష్ పేర్కొన్నారు. క్రైస్తవుల పర్వదినం గుడ్ ఫ్రైడే పండుగ సందర్భంగా శుక్రవారం మంథని మున్సిపల్ పరిధి శ్రీపాద కాలనీ గల సీయోను చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకల్లో ఆయన మాట్లాడుతూ మానవాళి పాప పరిహార్థం క్రీస్తు సిలువ మరణం పొందాడని, ప్రేమ, సహనం, శాంతికి నిర్వచనం యేసు క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దిక్సూచి అని,మానవవాళికి ప్రేమ, శాంతిమార్గం చూపిన మహనీయుడు యేసుక్రీస్తు అని అన్నారు. అతడి అనుగ్రహం అందరిపైనా ఉండాలని తెలిపారు. జీసస్ బోధనలతో ప్రపంచ శాంతి మయం కావాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఏసుక్రీస్తు ప్రభువు సత్యాన్ని ఏనాడు విడనాడలేదని, తను నమ్మిన సిద్ధాంతం కోసం, తన భక్తుల కోసం ప్రాణాలు అర్పించిన గొప్పమహా నీయుడని ఆయనను కొనియాడారు. క్రీస్తు బోధనలు అందరూ అవగతం చేసుకొని, సన్మార్గంలో ముందుకెళ్లాలని ఆయన తెలిపారు. యేసు దైవత్వము సంబం ధించిన విద్యను క్రిస్టోలోజి అని పిలు స్తారని, చరిత్రకారులు మానవ చరిత్రను యేసు క్రీస్తు జీవించిన కాలాన్ని కొల మానంగా తీసుకుంటారు. క్రీస్తు జన్మించకముందు కాలాన్ని క్రీస్తుపూర్వం అని, క్రీస్తు జన్మించిన తర్వాత కాలనీ క్రీస్తుశకం అని పేర్కొంటారని వివరించారు. క్రీస్తు ప్రభువు సూచించిన మార్గంలో నడుస్తూ ప్రతి ఒక్కరి హృదయాల్లో ప్రేమ నిండాలని తెలిపారు. ప్రేమ, కరుణ, క్షమాగు ణాలను ఏసు తన జీవిత సందేశంగా మానవాళికి అందించారు.. ప్రతి మనిషి పరోపకార గుణం అలవరుచుకోకపోతేజీవితానికి అర్థం ఉండదన్నారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ద్యానించారు. అనంతరం శ్రీపాద కాలనీ చర్చి నుండి అంబేద్కర్ చౌక్ వరకు సిలువ ధ్యాన సువార్త ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మంథని మార్క్, అజ్మీరా దయారాజు, కలువల సామ్యూల్, గద్దల రాజేష్, కాంపెల్లి దాస్, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, దాసరి సదానందం, రామగిరి కుమార్, ఈర్ల సదా నందంతో పాటు స్త్రీల కమిటీ నాయకులు హేమలత పద్మజ ప్రేమాలత తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో పెద్దపల్లి వాసికి చోటు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 18 :** సంగీత వాయిద్యమైన కీబోర్డ్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరచి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో బోయిని ప్రసాద్ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరెన్నో ప్రపంచ రికార్డులు అందుకోవాలని పలువురు సంగీత అభిమానులు కోరారు.గత ఏడాది డిసెంబర్ 1వ తేదీన హలేల్ సంగీత పాఠశాల ద్వారా ప్రపంచ స్థాయిలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ మ్యూజిక్ ప్రదర్శన జరిగింది. ఆన్లైన్ మ్యూజిక్ ప్రదర్శనలో పాల్గొన్న 1046 మంది విద్యార్థులు గంట సమయంలో కీబోర్డు వాయించి తమ ప్రతిభను కనబరచుకొని గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కించుకోగా.. అందులో పెద్దపల్లి ప్రాంతానికి చెందిన భూం నగర్ నివాసి బోయిని ప్రసాద్ కూడా ఉన్నారు.ప్రపంచ రికార్డు నెలకొల్పిన ఈ బృందంలో వీరి ప్రతిభను గుర్తించిన వరల్డ్ రికార్డు ప్రతినిధులు ఆనంద్ రాజన్, హలేలు మ్యూజిక్ పాఠశాల వ్యవస్థాపకులు అగస్టీన్ దండింగి ఏప్రిల్ 14 న సర్టిఫికేట్ తో పాటు మెడల్ అందించారు. ఈ ఘనత సాధించిన బోయిని ప్రసాద్ ను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు అభినందించి , భవిష్యత్తులో అత్యుత్తమ సంగీత ప్రతిభను ప్రదర్శించి, ప్రపంచ రికార్డులు మరిన్ని పొందాలని దీవించారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్18 :** కోరుట్ల పట్టణ 7,8,9,వ వార్డులలో ఆయా వార్డు ఇంచార్జిల ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణ కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాం గాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన వార్డు వార్డులలో ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.ఈ కార్య క్రమంలో వార్డ్ ఇంచార్జిలు ముత్యాల గంగాధర్, అన్నం అనిల్ ఎంబేరి నాగభూషణం ఆడెపు మదు, సోగ్రాభి, నాజుముద్దీన్, ఏ ఆర్ అక్బర్ మచ్చ కవిత,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు వార్డులలో మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వెలమ కులస్తులకు ఆర్థిక భరోసా



**చురకలు విలేకరి, జగిత్యాల , ఏప్రిల్ 18 :** ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన నిరుపేద పద్మనాయక సభ్యునికి వెలమ కుల సంఘ సభ్యులు ఆర్థిక భరోసాను కల్పించారు. జగిత్యాల పద్మనాయక హాల్ లో ఇటీవల మృతి చెందిన గంద్ర వంశీధర్ రావు పిల్లల సహాయార్థం పద్మనాయక సంఘం ఆధ్వర్యంలో సేకరించిన డబ్బులు 4 లక్షల ఫిక్స్ డ్ బాండ్ రూపంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చే వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వీటితోపాటు ఎమ్మెల్యే సంజయ్ 25000, డాక్టర్ వేణు బాబు 25000, ఓరుగంటి రమణారావు 10,000, అల్లిపూర్ పద్మనాయక సంఘం నుండి 34000 నాచుపల్లి పద్మనాయక సంఘం నుండి 31,000 వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ పద్మనాయక సంఘ సభ్యులకు ప్రతి ఒక్కరికి అండగా సంఘం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులుఅయిల్నేని సాగర్ రావు, ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణుగోపాల్ రావు, కోశాధికారి కృష్ణారావు, ఉపాధ్యక్షులు సురిగినేని కమలాకర్ రావు, సంయుక్త కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు, ఇమ్మనేని ప్రశాంత రావు, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ రావు, అజయ్ రావు,అనిల్ రావు, మెన్నేని సురేందర్ రావు, పునుగోటి సురేందర్ రావు,రాంప్రసాద్, మహిళ కార్యవర్గ సభ్యులు సరళ, హరిప్రియ మరియు సలహా మండలి సభ్యులు వొద్దినేని పురుషోత్తం రావు, ఓరుగంటి రమణారావు, కొలుగూరి దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మెట్పల్లిలో భారీ వర్షం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 18 :** ఈరోజు మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ ఆదేశాలతో మెట్పల్లిలో భారీ వర్షం కురిసినందున రోడ్లపై చెట్లు కూలి వర్షపు నీరు ఆగిపోవటం వలన పారిశుద్ధ్య సిబ్బందిచే మరియు జెసిబి సహాయంతో తీయించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో ముజీబ్ అశోక్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 18 :** జగిత్యాల జిల్లాలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలోని దాదాపు అన్ని క్రైస్తవ దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ వేడుకల సందర్భంగా జగిత్యాల పట్టణంలోని మిషన్ కంపౌండ్ లో గల సీఎస్ఐ వెస్లీ చర్చి లో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు హాజరై సిలువపై యేసు పలికిన ఏడు మాటలు ధ్యానించి ఏసు క్రీస్తు త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం వెస్లీ చర్చ్ ఫాస్ట్రేట్ చైర్మన్ రేవా. జీవరత్నం ప్రత్యేక గుడ్ ఫ్రైడే దైవ సందేశంను అందించగా, ఉమెన్స్ ఫెలోషిప్ సభ్యులు ప్రత్యేక గుడ్ ఫ్రైడే గీతాలను ఆలపించారు. వేడుకల్లో ఆలయ కమిటీ, వెస్లీ చర్చ్ యూత్ సభ్యులు భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అటు జగిత్యాల పట్టణంలోని వివిధ క్రైస్తవ సంఘాల చర్చ్‌ల్లోనూ గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. హెబ్రోన్ మందిరంలో జరిగిన కార్యక్రమంలో నిజామాబాద్ కు చెందిన స్పీకర్ డాక్టర్ సందీప్ భార్గవ్, స్థానిక సేవకుడు అబ్రహం తో పాటు కమిటి సభ్యులు మోహన్ రావు, రవి సామెల్, సంజీవ్, విక్రం తదితరులు పాల్గొన్నారు. ధరూర్ చర్చిలో పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొని గుడ్ ఫ్రైడే ప్రార్థనలు చేశారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 18 :** ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని రామాజిపేట్, మూటపెల్లి, కొత్తపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఆరు కాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బేతి మోహన్ రెడ్డి,డైరెక్టర్లు బోడ భూమారాజం,గుండ నరేష్,మాజీ సర్పంచ్ లు బెక్కం తిరుపతి,మన్నెగుండ్ల వెంకమ్మ నర్సయ్య,బత్తిని రాజేశం,బెజ్జంకి రమాదేవి మోహన్,మాజీ ఎంపీటీసీలు మందుల శ్రీనివాస్,ఆకుల మహేష్,మాజీ ఉప సర్పంచ్ కాటి పెల్లి రాజశేఖర్,జకీలేటి హరీష్ రావు,ఇంచార్జ్ సీఈఓ కటుకం జగదీశ్ సెంటర్, సెంటర్ ఇంచార్జి గుగ్గిల్ల సురేష్,పల్లికొండ మహేష్, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విఠల్‌శెట్టి మృతి తీరని లోటు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 18 :** జగిత్యాల పట్టణంలో గత 40 సంవత్సరాలుగా గణేష్ భవన్ ఉడిపి హొటల్ ను నిర్విరామంగా ప్రజల మన్ననలతో నిర్వహిస్తున్న హొటల్ అధినేత విఠల్ శెట్టి మరణం తీరని లోటని పలువురు నాయకులు పేర్కొన్నారు. అతని మృతి పట్ల కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ఉపాద్యాయ సంఘ నాయకుడు అలిశెట్టి రాజు, కందుకూరి నాగరాజు, న్యాయవాది భూసారపు శ్రీనివాసు గౌడ్, ఎలుగందుల శేఖర్, గాజుల నగేష్, వాసాల వెంకటేశ్వర్లు, గంగిపెల్లి శేఖర్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# వృద్ధుల్లో మనోధైర్యం నింపేందుకు అవగాహన సదస్సులు

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 18 :** వృద్ధుల్లో మనోధైర్యం నింపేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వృద్ధుల ఆత్మహత్యల నివారణ-పిల్లల బాధ్యత అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి పలు అంశాలను వివరించారు. రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్య చేసుకున్నా విచారణ జరపాలని పోలీసు అధికారులను కోరారు. వృద్ధుల ఆత్మహత్యలకు పాల్పడకుండా వారి పిల్లలు బాధ్యత వహించాలన్నారు. స్వంత ఇంటిలో నుంచి గెంటివేయడం, వృద్ధుల వసతి గృహాలు, అనాధ శరణాలయాల్లో నెట్టివేయడం, ఆస్తులను బలవంతంగా పిల్లలు తమ పేరిట రాయించుకొని కూడా పోషించక పోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాటి నివారణకు సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర అధ్యక్షుడు పి. నర్సింహారావు సూచనలతో జిల్లా, డివిజన్ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వృద్ధుల ఆత్మహత్యల నివారణకు జిల్లా, డివిజన్ కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒక మానసిక వైద్య నిపుణుడిని నియమించాలన్నారు. ఈ సదస్సులో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, కౌన్సిలింగ్ ప్రతినిధులు పి.సి. హన్మంత్ రెడ్డి, దిండిగాల విఠల్ ఎం.డి. యాకూబ్, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, యువజన సంఘాల జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ధోనూరి భూమా చారి, మహిళా సంఘాల నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ, సింగం పద్మ, తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి




**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 18 :** వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆదేశాల మేరకు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం జగిత్యాల పట్టణంలోని అన్ని మస్జీదుల వద్ద ముస్లింలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్బంగా పెద్ద సంఖ్యలో యువత చేతికి నల్లబ్యాడ్జిలు ధరించి, ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన నల్ల చట్టాలను వెనక్కి తీసుకొనే వరకు శాంతియుతంగా నిరసన తెలుపుతామన్నారు. కార్యక్రమంలో ముస్లింసంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 18 :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ అన్నారు శుక్రవారం ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్, అరెపల్లి, దొంతపూర్, మగ్గిడి గ్రామాల్లో జైన, తిమ్మాపూర్ సహకార చైర్మన్ లు సౌళ్ల నరేష్, సాయిని సత్తెన్నలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మొసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ మహమ్మద్ రఫీక్, కాశెట్టి రాజేష్, సహకార సంఘం డైరెక్టరలు చిగిరి జలపతి ,సముద్రాల సత్తయ్య, తిమ్మాపూర్ కాంగ్రెస్ నాయకులు, తిమ్మాపూర్ లిఫ్ట్ చైర్మన్ వావిలాల ప్రకాష్, యూత్ కాంగ్రెస్ నాయకులు లింగాల హరీష్ గౌడ్ కుమ్మరి నవీన్, సంపత్ రెడ్డి, బండపల్లి సత్తయ్య కాళ్ళ శేఖర్, కాళ్ళ సత్తయ్య కంది తిరుపతి మెంగని వినోద్ బరిగెల సతీష్, మోతె సత్తయ్య , సీఈఓ లు ప్రభాకర్, సాగర్ రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 18 :** కొడిమ్యాల మండలంలోని తిప్పాయపల్లి, అప్పారావుపేట గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించనున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మి లబ్ధి పొందాలన్నారు దళారులను నమ్మి మోస పోవద్దన్నారు. సెంటర్లలో అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని సూచించారు. తూకం వేసిన ధాన్యాన్ని వెనువెంటనే రైస్ మిల్లులకు తరలించి రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలువేరి నారాయణ గౌడ్, గోగురి మహీపాల్ రెడ్డి, బండ రవీందర్ రెడ్డి, సామనపల్లి రమేష్, బండ నరసింహ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, గట్ల మల్లారెడ్డి, నేరెళ్ల బాలయ్య, ఇన్చార్జి ఏపిఎం అంకం పద్మ, వివోఏలు సుజాత, మౌనిక, రైతులు పాల్గొన్నారు.

# ఆలయ పునః నిర్మాణానికి విరాళం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 18 :** మెట్ పల్లి పట్టణంలోని శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయ పునః నిర్మాణ పనులకు పట్టణ వ్యాపారవేత్త అడెపు శివకుమార్ -రమ ఒక లక్ష యాభై ఐదు వేల రూపాయలు విరాళంగా అందించి శ్రీ శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంలో మహారాజ పోషకులుగా సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం , సంకు ఆనంద్, గుంటుక గౌతమ్, అన్నం నాగరాజ్, భీమనాథ్ సత్యనారాయణ కోశాధికారి బేతు భాస్కర్, ద్యావనపల్లి గణేష్, వాసాల నరేష్, హన్మాండ్లు, వడ్డేపల్లి చిన్న చిన్నయ్య, రాంపెల్లి శ్యామ్, చాట్ల గణేష్ అడెపు శివాజీ, కట్కం గంగారాం, అడెపు రమణ, గుంటుక శ్యామ్ ,బాస రవి , గాజంగి శ్రీనివాస్, గుంటుక మహేష్, తుమ్మరాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో పల్లెనిద్ర



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్18 :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ పిలుపుమేరకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావుల ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. కోరుట్ల మండలంలోని సంగెమ్ గ్రామంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్, రాష్ట్ర కోశాధికారి శ్రీగద్దె నరహరి ఆధ్వర్యంలో గురువారం రాత్రి దళితవాడలో భోజనం చేసిన అనంతరం గ్రామంలో పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవా అధ్యక్షులు నాయిని సురేష్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, జాతీయ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ పటేల్, గ్రామ శాఖ సేవ దళ్ అధ్యక్షులు అఖిల్, సీనియర్ నాయకులు పోతుగంటి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి పోలీసుల ప్రత్యేక తనిఖీలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 18 :** రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆలోచన మేరకు జగిత్యాల పట్టణంలోని ప్రదాన కూడలు, బస్టాండ్, చౌరస్తాల్లో, రహదారి పాయింట్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిషేధిత మత్తుపదార్థాలు, ఇతర చట్టవిరుద్ధ వస్తువులను గుర్తించేందుకు శిక్షణ పొందిన నార్కోటిక్ డాగ్ స్క్వాడ్లతో , బాంబ్ స్క్వాడ్ సిబ్బందితో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల నేరాలు నివారించడం, నిషేధిత మత్తుపదార్థాల వినియోగం, అక్రమ రవాణా నిరోధించడం, చట్టవిరుద్ధ చర్యలపై పటిష్ట నిఘా పెట్టడం, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచి వారి వివరాలను తెలుసుకున్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 కి సమాచారం అందించాలని సూచించారు. సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, బీర్ పూర్, ఏప్రిల్ 18 :** ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని బీర్ పూర్ పిఎసిఎస్ చైర్మన్ ముప్పాల రాంచందర్రావు అన్నారు. శుక్రవారం తుంగూర్, చర్లపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సాగర్, సుభాష్, కృష్ణారావు, పోషన్న, జితేందర్, హరినాయక్, గంగాధర్, సిఈఓ తిరుపతి, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వెల్గటూర్‌లో సర్వోదయ సంకల్ప శిభిరం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 18 :** రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ లో భాగంగావెల్గటూర్ మండలం పాశిగామ శివారులోని హరిత హొటల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల కురెండురోజుల పాటు సర్వోదయ సంకల్పశిబిరం శుక్రవారం ప్రారంభించారు. ఈ శిబిరంలోప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్, కార్యక్రమ అసెంబ్లీ ఇంచార్జి సిద్దేశ్వర్, ఎఎంసి ఛైర్పర్సన్ గుండాటి గోపిక రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

# అకాల వర్షం... అన్నదాత ఆగమాగం...

**-మార్కెట్ యార్డుల్లో తడిసిన ధాన్యం, పసుపు**
**నేలకొరిగిన వరి, నువ్వు**
**-పంటలు... నేలరాలిన మామిడి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 18 :** రైతన్నలు ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంట చేతికి వచ్చే సమయంలో భారీ ఈదురు గాలులు, వడగండ్ల వానతో అన్నదాతలను నట్టేట ముంచింది. జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం భారీ ఈదురు గాలులు, వడగండ్ల వాన కురవడంతో చేతికి వచ్చిన వరి, నువ్వులు, మామిడి పంటలు ధ్వంసమయ్యాయి. పలు వ్యవసాయక్షేత్రాల్లో వరి, నువ్వుల పంటలు నేలకొరిగాయి. వడగండ్ల వానకు కోతకు వచ్చిన మామిడి పంట నేలరాలడంతో రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాల్లో భారీ ఈదురు గాలులకు పలు చోట్ల ఇంటిపైకప్పులు ఎగిరిపోగా, పలు చోట్ల భారీ వృక్షాలు నేలకొరగాయి. విద్యుత్ తీగలు తెగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో అమ్మకానికి వచ్చిన పసుపు వర్షపు నీరు



చేరడంతో తడిసి ముద్దైంది. గిట్టుబాటు ధర లేక పసుపు రైతులు ఆందోళన చెందుతున్న సమయంలో ఆకాల వర్షాలు రైతులను మరిన్ని కష్టాల పాలు చేస్తున్నాయి. పలు గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ పంటను అమ్ముకోవడానికి తీసుకురాగా, ఆకాల వర్షంతో తీసుకవచ్చిన పంట తడిసిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అద్దంకి వ్యాఖ్యలు అహంకారపూరితం




**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 18 :** మోడీ, అమిత్ షా లు కేడీలు, దొంగలు, దరిద్రులు అంటూ మోడీని తొక్కి తన్ని జైలులో పెడతామంటూ ఒక ప్రధాని పదవిలో ఉన్న మోడీని ఏకవచనంతో సంభోదించడం రాజ్యాంగ బద్ధమైన ఎమ్మెల్సీ పదవిలో ఉన్న అద్దంకి దయాకర్ అహంకారానికి నిదర్శనమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్, ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ విమర్శించారు. శుక్రవారం ప్రధాని మోడీ, అమిత్ షా లపై ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలపై సత్యం, సత్యనారాయణ స్పందించారు. బ్రిటిషోళ్ళకే భయపడలేదని బీజేపీకి భయపడం అన్న దయాకర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం అని అన్నారు. బ్రిటిషోళ్ల నాటిన విత్తనమే కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ మొట్టమొదటి అధ్యక్షుడు ఏ.ఓ హ్యూమ్ ఒక బ్రిటిష్ అధికారి అన్న విషయం దయాకర్ కు తెలియక పోవడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. గుజరాత్ లో జరిగిన ఏఐసీసీ సమావేశాల్లో బీజేపీని ఓడిస్తాం అనగానే సోనియా, రాహుల్ పై ఈడీ దాడులు చేస్తోందని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. గతంలో సుబ్రహ్మణ్య స్వామి నేషనల్ హెరాల్డ్ మీద మని ల్యాండరింగ్ కేసు వేశారని అప్పటి నుండి దానిమీద ఈడీ విచారణ జరుపుతోందని, విచారణలో భాగంగా సోనియా, రాహుల్ ల ప్రమేయం ఉన్నట్టు ఈడీ గుర్తించడం తోనే సోనియా, రాహుల్ ల మీద ఛార్జ్ షీట్ ఫైల్ చేసిందని అన్నారు. ఈడీ అనేది రాజ్యాంగ బద్ధమైన ఒక సంస్థ అని అలాంటప్పుడు మోడీకి అమిత్ షాకి ఏమి సంభందం అని ప్రశ్నించారు. ఈడీ అనేది బిజెపి అధికారంలో వచ్చాకనే రాలేదని రాజ్యాంగం, అంబెద్కర్ గురించి పదే పదే మాట్లాడే కాంగ్రెస్ పార్టీ ఈడీని అవమానిస్తే రాజ్యాంగాన్ని అంబెద్కర్ని అవమానించినట్లేనని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ఒకవేళ ఈకేసులో సోనియా, రాహుల్ ల తప్పు లేకుంటే కోర్టులో తమ నిజాయితీని నిరూపించుకోవాలని, ఈడీ ఆఫీస్ ల ముందు నిరసనలు తెలపడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. దేశమంతా కులగణన చేపట్టాలని పార్లమెంట్లో రాహుల్ డిమాండ్ చేయడం వల్లనే బిజెపి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నాయకులు అసలు సోనియా,రాహుల్ ఏ కులానికి చెందినవారో గాంధీ కుటుంబానికి సోనియా కుటుంబానికి ఉన్న సంబంధం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. చెట్టుపేరు చెప్పుకొని కాయలు అమ్ముకున్నట్లు గాంధీ పేరు తగిలించుకొని నకిలీ గాంధీలు తయారు అయ్యారని వారిని దేశప్రజలు ఏమాత్రం విశ్వసించడం లేదని అందుకే వరుసగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొందపెడుతున్నారని, దీన్ని కాంగ్రెస్ నాయకులు జీర్ణచుకోలేక చౌకబారు విమర్శలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఎక్కువ కాలం పాలించి స్కాంగ్రెస్ పార్టీగా మారిందని ఏద్దేవా చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కోశాధికారి సుంకేటి దశరథరెడ్డి,పట్టణ ఉపాధ్యక్షుడు బైరి రాజేందర్, రాగిల్ల నారాయణ తోపాటు పలువురు ఉన్నారు.

# విధులను బాధ్యతగా నిర్వర్తించుకోవాలి

**-ఆర్ జి 2 జిఎం వెంకటయ్య**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 18 :** సింగరేణి సంస్థలో నూతనంగా విధుల్లో చేరే వారు తమ విధులను బాధ్యతగా నిర్వర్తించుకోవాలని ఆర్ జి టు జిఎం బి వెంకటయ్య అన్నారు. శుక్రవారం కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను జిఎం కార్యలయం నందు అందజేశారు. కారుణ్య నియామకాలలో భాగంగా చనిపోయిన /మెడికల్ ఇన్వలిడేషన్ అయినటువంటి 10 మంది మాజీ ఉద్యోగుల వారసులకు శుక్రవారం ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య నియామక పత్రాలు అందజేశారు.ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న వారిలో ఒక మహిళ ఉన్నారు. వారికి ఆర్జీ-2 ఏరియాలో పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్స్ అందజేయడం జరిగింది.వారసత్వంగా మీ తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గైరుహాజరు లేకుండా మంచి క్రమశిక్షణతో, భూగర్భ గనులలో అన్నిరకాల వృత్తులను నేర్చుకొని సీనియర్ ఉద్యోగుల సూచనలు అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, ఏజెంట్ వకీల్ పల్లి ఏ.నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజీఎం (పర్సనల్) %డ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజీఎం ఐఇ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వంశీధర్ మరియు మాజీ ఉద్యోగుల వారసులు తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ ప్రారంభించిన ప్రభుత్వ విప్



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 18 :** ధర్మపురి బ్రాహ్మణ సంఘంలో మంథని సీతా రామ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన అంబులెన్స్ సర్వీస్ ను శుక్రవారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి గ్రామానికే కాకుండా మండలానికి ఈ అంబులెన్స్ తో చాలా ఉపయోగపడుతుందని, దాతలు మంథని సీతా రామ సేవా సదన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం, అన్నపూర్ణ సేవా సంస్థ, గాయత్రి నిత్యాన్న దాన సత్రం అధ్యక్ష కార్యదర్శులు కొరిడే దత్తాత్రే దినేష్ ఇందారపు రామన్న నందగిరి గిరిధర్ సంగనభట్ల నరేందర్ శ్రీకాంత్ రెడ్డి సంగీ సత్యమ్మ గాజుభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత



**-కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వడి నర్సింగరావు**

**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్18 :** కోరుట్ల మండలం సంగేమ్, నాగులపేట గ్రామాలలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వడి నర్సింగరావు, అసెంబ్లీ ఈ ప్రోగ్రాం కోర్డినేటర్ కత్తి వెంకట స్వామి హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత అని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను, అహింస మార్గాన్ని గ్రామ గ్రామ న ప్రతి ఒకరు ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్ సాక్షి గా అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్ ని అవమానించిన కేంద్ర మంత్రి అమిత్షాని మంత్రి వర్గం నుండి తొలగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చివేయాలని చూస్తుందన్నారు. రాజ్యాంగాన్ని రక్షించు కోవాల్సిన భాద్యత ప్రతి ఒక పౌరుడిపైన ఉందన్నారు. బడుగు బలహీన వర్గాలకు వర్గాలకు సామజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోని సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్, బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షులు నాయిని సురేష్, సేవదల్ రాష్ట్రా కోశాధికారి శ్రీగద్దె నరహరి,కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు మంతెన నర్సయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బొల్లి నరసయ్య, పోతుగంటూ వెంకగౌడ్, పరుస తుకారాం,సింగిరెడ్డి నవీన్ రెడ్డి ముంజ రాజా గౌడ్, జక్కుల రాజం, రామచంద్ర రావు, ఎం డి. జనీల్, సింగిరెడ్డి శేఖర్ రెడ్డి, తీగల మహేష్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి పరామర్శ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 18 :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కల్వల రాజేషమును జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ శుక్రవారం పరామర్శించారు.కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కలవల రాజేశం ఇటీవల అనారోగ్యానికి గుర్తై కరీంనగర్ హాస్పిటల్ కు వెళ్ళినారు తన ఆరోగ్యం పరిస్థితి నీ కుమారుడు కలవల శ్రీరామ్ ను అడిగి తెలుసుకున్నారు. త్వరగానే కోరుకుంటున్నాని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పాడు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్యాల మల్లేష్ మాదాసు విజయ్ సంపత్ కుమార్ ఉన్నారు.